## మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు

3




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

మంగళవారం 12 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


### రాబోయే ఒలింపిక్స్‌లో

# బంగారు పతకం సాధించాలి

- రాష్ట్ర మంత్రి పొంగులేటి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాబోయే ఒలంపిక్స్ లో మన తెలంగాణ రాష్ట్రం నుంచి బంగారు పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో



కలిసి వైరా పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయా ల సంస్థ ఆవరణలో నిర్వహించిన పదవ జోనల్ స్థాయి మిగతా 2లో..



పంద్రాగస్టు నాటికి మంచుకొండ

## ఎత్తిపోతల పూర్తి...

- రాష్ట్ర మంత్రి తుమ్మల

3



### కేటీఆర్‌తో ఢిల్లీలో పర్యటించిన ఎంపీ వద్దిరాజు



న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కే.టీ.రామారావు ఢిల్లీలో సోమవారం సాయంత్రం కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో భేటీ అయ్యారు. అమృత్ పథకం టెండర్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులకు ప్రయోజనం చేకూర్చేలా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సాక్ష్యాధారాలతో కేటీఆర్ కేంద్ర మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత కే.ఆర్.సురేష్ రెడ్డి,ఉప నేత వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు,మాజీ ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్,మాలోతు కవిత, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు ఉన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి...


3

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

# 'సిరిగుండం'లో సర్వే చేయండి

- కలెక్టర్ ఐటిడిఏ పిఓ భద్రాచలం ఎమ్మెల్యేలను కలిసిన సిరిగుండం గ్రామస్తులు
- సిరిగుండం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టాలని విజ్ఞప్తి
- రెవెన్యూ మంత్రితో మాట్లాడి సమగ్ర కుటుంబ సర్వే జరిగేలా చూస్తానని హామీ ఇచ్చిన భద్రాచలం ఎమ్మెల్యే

5



# రాబోయే ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించాలి





(మొదటిపేజీ తరువాయి..)

విద్యార్థినుల క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 3 రోజుల పాటు జరిగే పదవ జోనల్ స్థాయి విద్యార్థినుల క్రీడా పోటీలు నేడు ప్రారంభమయ్యాయని, ఖమ్మం ఉమ్మడి జిల్లా పరిధిలోని 14 సాంఘిక సంక్షేమ గురుకులాల్లోని సుమారు 1190 మంది పిల్లలతో వైరా పాఠశాలలో క్రీడా పోటీలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 చోట్ల ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వ పని తీరు ఎలా ఉందో గమనిస్తున్నారని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చి 11 నెలలు అవుతుందని, విద్యా, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 657 కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామని మంత్రి అన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో పెండింగ్ ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతులు, నియామక ప్రక్రియ ను పారదర్శకంగా ప్రజా ప్రభుత్వం చేపట్టిం దని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల మంది టీచర్లకు బదిలీలు పదోన్నతులు లభించాయని, మెగా డీఎస్సీ ద్వారా 11 వేలకు పైగా కొత్త టీచర్లు నియమించామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఉద్యోగస్తులకు ఒకటో తేదీ జీతాలు అందించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు నిరుత్సాహానికి గురి కాకుండా కార్పోరేట్ కు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 150 కోట్లు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. నవంబర్ 14న మరో 60 స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని మంత్రి అన్నారు. పేదలు ఇబ్బంది పడవద్దని ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ మెస్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఆడపిల్లలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు కాస్మోటిక్స్ చార్జీలను పెంచామని మంత్రి తెలిపారు. పేదలకు మంచి వసతులు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే ఒలింపిక్స్ లో మన భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి బంగారు పతకాలు సాధించే విధంగా క్రీడలను ప్రోత్సహించాలని, చదువు ఒకటే కాకుండా క్రీడలలో కూడా విద్యార్థులకు శిక్షణ అందించాలని, చదువుకున్న విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఇటీవలే ప్రారంభించుకు న్నామని, అదే విధంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చిన్న దేశం సౌత్ కొరియా 16 బంగారు పతకాలు సాధించిందని, అక్కడ విధానాలను పరిశీలిస్తూ, మేధావులను సంప్రదిస్తూ రాబోయే ఒలింపిక్స్ పోటీలో ఎక్కువ బంగారు పతకాలు సాధించడ మే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. క్రీడలతో పాటు చదువుపై మంచి దృష్టి పెట్టి తల్లిదండ్రులకు, గురువులకు, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకుని రావాలని, పదవ జోనల్ క్రీడా పోటీలు విజయవంతంగా పూర్తి కావాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, విద్య, వైద్యం, వ్యవసాయం పై మన జిల్లా మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించారని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నామని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచేందుకు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మంత్రి చొరవతో చాలా రోజులుగా పెండింగ్ ఉన్న డైట్, కాస్మొటిక్ ఛార్జీలను సైతం ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో పిల్లలకు ఆంగ్ల భాష బోధన, మధ్యాహ్న భోజన నాణ్యత, క్రీడల పట్ల మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని, అందులో భాగంగా ఈరోజు జోనల్ కార్యక్రమం పెట్టామని, అంతర్జాతీయ పాఠశాలల పోటీలకు తక్కువ కాకుండా ఇక్కడ పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులంతా జరిగే క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని, గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, గొప్ప హోదాల్లో ఉన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు హాస్టల్లలోనే చదివారని, క్రీడలలో గెలుపోటములు, చిన్న, చిన్న దెబ్బలు తాకడం సహజమని, విద్యార్థులు ఉత్సాహంతో పోటీలలో పాల్గొనాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం హాస్టల్స్ లో పిల్లలకు మంచి నాణ్యమైన ఆహారం అందాలని డైట్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. పేద విద్యార్థులు తల్లిదండ్రులకు భారం కాకుండా అన్ని అవసరాలు ప్రభుత్వమే తీర్చే దిశగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యార్థులు బాగా చదివి పెద్ద, పెద్ద ఉద్యోగాలు చేయాలని, గొప్ప లక్ష్యాలను సాధించి రాష్ట్రాని కి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జోనల్ అధికారిణి కొప్పుల స్వరూపారాణి, డి.సి.ఓ. రాజ్యలక్ష్మి, వైరా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. సమత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వివిధ గురుకులాల విద్యాల యాల ప్రిన్సిపాల్ లు, జోనల్ గేమ్స్ రూరల్ ఓవరాల్ ఇంచార్జ్ కె. శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, టీచర్స్, గురుకులాల సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.

# మలీదు జగన్‌కు భద్రు ఘన నివాళులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇటీవల గుండెపోటుతో మరణించిన కార్పొరేటర్ మలీదు జగన్ కర్మ కార్య క్రమంలో సోమ వారం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. జగన్ చిత్రపటానికి పూలమాలలు వేసి , నివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు. వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, ఉపాధ్యక్షురాలు బి. జ్యోతి , కార్యదర్శి విజయ , సహాయ కార్యదర్శి భవాని , జిల్లా అధికార ప్రతినిధి త్రివేణి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జంగిపల్లి రవి , అఖిల్ , కిషన్ నాయక్ తదితరులు పాల్గొని , జగన్ కు నివాళులు అర్పించారు.



# కాంగ్రెస్‌లోకి వలసలు...

- **యువజన సంఘం భారీ చేరికలు**





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం స్థానిక సంజీవరెడ్డి భవన్లో జరిగిన కార్యక్ర మంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికై ఆకర్షి తులై మధిర నియోజకవర్గం చింతకాని మండలం అనంతసాగర్ గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి 21 కుటుంబాలు జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసా ద్ గారు మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వ ర్లు గారు సమక్షంలో అనంతసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగారపు రవి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగినాయి. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ ఇన్చార్జి బందుల నాగార్జున జిల్లా నాయ కులు నెల్లూరు కోటేశ్వరరావు పెద్దలు బత్తుల శ్యాంసుం దర్రావు చంద్ర చలమయ్య గారు ఇటుకరాల లెనిన్ గారు పాల్గొన్నారు.

# నేడే సిపిఐ(ఎం) వైరా పట్టణ మహాసభ.

- **మహాసభకు అన్ని ఏర్పాట్లు పూర్తి.**
- **వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్.**



**వైరా, కెరటం న్యూస్**

సీపీఐ(ఎం) మహాసభకు వైరా పట్టణం ముస్తాబైం ది. మంగళవారం బ్రాహ్మణపల్లి లోని కామశెట్టి కళ్యాణ మండపంలో జరుగనున్న సిపిఐ(ఎం) వైరా పట్టణ 15వ మహాసభకు కార్యకర్తలు, నాయకులు ఎర్రతోర ణాలు, ఎర్రజెండాలతో అలంకరణ చేశారు. డివైడర్ల వెంట ఎర్రతోరణాలు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. బందేల ఫౌల్ నగర్, చిత్తారు నాగమ్మ ప్రాంగణంలో నిర్వహిస్తున్నా మహాసభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీపీఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి తెలిపారు. ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను చర్చించి ప్రజా పోరాటాల రూపకల్పన జరుగుతుం దన్నారు. పాలకులు మారుతున్నా ప్రజల సమస్యలు పరిష్కారం కావటం లేదని, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుందని, ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలు ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ మాచర్ల భారతి, కామ్రేడ్ కళ్యాణం వెంకటేశ్వరరావు, కామ్రేడ్ భూక్యా వీరభద్రం, కామ్రేడ్ బొంతు రాంబాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ మాదినేని రమేష్, కామ్రేడ్ మెరుగు సత్యనారాయణ హాజరవుతున్నారని, కేంద్రంలోని బీజేపీ విధానాలు వలన సమాజంలో పెరుగుతున్న అంతరాలను, పాలకుల తీరుపై మహాసభ లో ముఖ్య అతిథులు దిశానిర్దేశం చేస్తారన్నారు.

# పంద్రాగస్టు నాటికి మంచుకొండ ఎత్తిపోతల పూర్తి...

- **రాష్ట్ర మంత్రి తుమ్మల**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాలో సాగునీటి వసతి లేని రఘునాథపాలెం మండలానికి రాబోయే పంద్రాగస్టు నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి సరఫరాకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి అల్లిపురం ధంసలాపురం మధ్యలో ఉన్న ఖమ్మం ఔటర్ రింగ్ రోడ్డు ప్రదేశంలో ఖమ్మం జిల్లాలో నూతన రోడ్ల నిర్మాణ అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లా నుంచి పరిసర ప్రాంతాలకు నూతనంగా వేయబోతున్న జాతీయ రోడ్ల వివరాలను నేషనల్ హైవే సంస్థ మేనేజర్ దివ్య ముందుగా తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, గతంలో తాను మంత్రిగా పనిచేసిన సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని దాదాపు 45 మండలాలకు సాగునీటి సరఫరా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. పాలేరు నియోజక వర్గం పరిధిలో భక్త రామదాసు ప్రాజెక్టుతో 70 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలంలో సాగునీటి వసతి లేదని, ఎత్తైన ప్రాంతంలో ఉన్నందున సాగర్ నుంచి 66.33 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకం మంజూరు చేశామని, వి.వెంకటాయపాలెం గ్రామం దగ్గర 13



కిలోమీటర్ల వద్ద పంపు ఏర్పాటు చేసి మంచుకొండ ఎత్తిపోతల ద్వారా రఘునాథపాలెం మండలంలోని 30 చెరువులకు సాగర్ నీటి సరఫరా చేస్తామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులకు టెండర్లు వారం రోజులలో పిలిచి రాబోయే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి పనులు పూర్తి చేసి మండలానికి సాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సాగునీటి సరఫరా ద్వారా రఘునాథపాలెం మండలంలో మరింత హార్టికల్చర్ పంట విస్తరిస్తుందని అన్నారు. హైదరాబాదు నుంచి విశాఖపట్నం కారిడార్ లో భాగంగా సూర్యాపేట, ఖమ్మం వరకు నాలుగు లైన్ల హైవే నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ నాలుగు లైన్ల హైవే మొత్తం 165 కిలోమీటర్లు 5 ప్యాకేజీ లలో చేపట్టడం జరిగిందని అన్నారు. మన ఖమ్మం జిల్లాలో మొదటి ప్యాకేజీ క్రింద 772 కోట్లతో 33 కిలోమీటర్ల తల్లంపాడు నుంచి సోమవరం వరకు రోడ్డు పనులు 60 శాతం, రెండవ ప్యాకేజ్ క్రింద 637 కోట్లతో 29 కిలోమీటర్ల మేర సోమవారం నుంచి చింతగూడెం వరకు చేపట్టిన హైవే పనులు 62 శాతం, మూడవ ప్యాకేజీ క్రింద చింతగూడెం నుంచి రేచర్ల (ఏలూరు) వరకు 804 కోట్లతో చేపట్టిన 42 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు 66 శాతం పూర్తయ్యాయని, వచ్చే మార్చి 2025 నాటికి హైవే నిర్మాణ పనులు వంద శాతం పూర్తి కావాలని, హైవే పూర్తయ్యే సమయానికి ఆర్.ఓ.బి. కూడా పూర్తి కావాలని, ఆ దిశగా రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నాగపూర్ అమరావతి జాతీయ రహదారి ఎన్ హెచ్- 163జీ లో భాగంగా ఖమ్మం నుంచి విజయవాడ వరకు 2154 కోట్లతో 90 కిలోమీటర్లు, వరంగల్ నుండి ఖమ్మం 2300 కోట్లతో 108 కిలోమీటర్ల జాతీయ రహదారి పనులు ఇటీవల ప్రారంభమయ్యాయని, వీటిని నిర్దేశిత రెండు సంవత్సరాల్లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఖమ్మం నుంచి కురవి రోడ్, కురవి నుంచి అమరావతి రోడ్డు కనెక్టివిటి వస్తే ఖమ్మం పట్టణానికి రింగ్ రోడ్డు పూర్తవుతుందని, అమరావతి రోడ్డుకు సర్వీస్ రోడ్లు వేసే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ అంశాలపై మంత్రి సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మహిళకు అమెరికాలో కీలక బాధ్యతలు

- **ఒహాయో రాష్ట్రంలో సలహాదారుగా నియామకం**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరానికి చెందిన రామసహాయం బుచ్చిరెడ్డి, నిర్మల దంపతుల కుమార్తె రామసహాయం రాధిక అమెరికాలోని కొలంబస్లో ఉంటూ ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో డైరెక్టర్గా పని చేస్తున్నారు. కాగా, రాధికను అమెరికాలో ఒహాయో రాష్ట్ర మైనార్టీ డెవలప్మెంట్ ఫైనాన్స్ అడ్వయిజరీ బోర్డు సలహాదారుగా నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ మైక్ డివైన్ శనివారం ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. రాధికకు మహబూబాబాద్ జిల్లా బయ్యారం గ్రామానికి చెందిన రఘురాంరెడ్డితో 2006లో వివాహం జరగగా, ఆయనతోపాటు అమెరికా వెళ్లారు. అక్కడ ఓ ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలో ఇంజనీర్ గా చేరి అంచెలంచెలుగా కంపెనీలో డైరెక్టర్ స్థాయికి చేరుకున్నారు. 2009 నుంచి వివిధ కంపెనీల్లో ఉన్నత హోదాల్లో పనిచేస్తూ గుర్తింపు తెచ్చుకోవడంతో రాధికకు ఈ అవకాశం వచ్చిందని బుచ్చిరెడ్డి తెలిపారు. 2026 వరకు ఆమె ఈ పదవిలో కొనసాగుతారని చెప్పారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి...

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహిళలు నాణ్యత, నమ్మకమే బ్రాండ్ గా వ్యాపారంలో రాణించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఉన్న ఇందిర మహిళా శక్తి క్యాంటిన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. నలుగురు మహిళలు గ్రూప్ గా క్యాంటిన్ నిర్వహిస్తున్న నిర్వాహకురాలను పలుకరిస్తూ.. వ్యాపారం సాఫీగా సాగుతుందా.. సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నాణ్యతకు ఏలాంటి లోటు రాకుండా శుచి, శుభ్రత పాటించాలని సూచించారు. ప్రభుత్వం అందించిన ఇందిర మహిళ శక్తి పథకం లబ్ది పొందారు, ఇంకనుండి నమ్మకమనే పెట్టుబడితో ముందుకు సాగి ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ ఆకాక్షించారు. ఇంకా వ్యాపార అభివృద్ధికి ఏలాంటి అవసరం ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. క్యాంటీన్ లో కలెక్టర్ టీ త్రాగారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు తదితరులు ఉన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ వారు నగరంలోని స్థానిక గట్టయ్య సెంటర్ ఉపేంద్ర నగర్ లో గల కవిత డిగ్రీ మరియు పీజీ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్య వ్యాసనం, మాదక ద్రవ్య దుర్వినియోగం నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాము మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు అవుతున్న వారిలో చాలామంది విద్యార్థులే ఉంటున్నారని ఇది వారి భవిష్యత్తును చాలా దెబ్బతీస్తుంది అన్నారు. అంతేకాకుండా మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారు తమకు పట్టుపడితే శిక్ష కఠినంగా ఉంటుందని కాబట్టి విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జయశ్రీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వొచ్చని అలాంటి వారిపై ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో మాదక దవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కవిత



కళాశాలల కరస్పాండెంట్ పారుపల్లి ఉషా కిరణ్, కవిత డిగ్రీ కళాశాల డాక్టర్ సి హెచ్ రాధాకృష్ణమూర్తి, కవిత పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పారుపల్లి రాజా రాణి, నెహ్రూ యువ కేంద్రం అకౌంట్స్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ కె భానుచందర్ , కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, కళాశాల బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్, యాంటీ నార్కోటిక్స్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది,కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాలఎన్ సి సి క్యాడేట్స్,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం

- రాష్ట్ర మంత్రి పొంగులేటి
- 27 రోజుల్లో రూ. 18 వేల కోట్ల రుణమాఫీ.. మంత్రి





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం రైతు కళ్ళల్లో ఆనందం చూడడానికి, రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం చిన్నవెంకటగిరి గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, లబ్ధిదారులకు కళ్యాణాలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. మంత్రి ఈ సందర్భంగా చిన్నవెంకటగిరి గ్రామం ఎస్సి/బిసి కాలనీలో రూ. 13 లక్షల వ్యయంతో, ప్రాథమిక పాఠశాల వద్ద రూ. 21 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతు కళ్ళల్లో ఆనందానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చేపట్టిందని, 27 రోజుల్లోనే రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, ఇంకా13 వేల కోట్ల రుణమాఫీ డిశంబర్ మాసంలోగా పూర్తి చేస్తుందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 19,36,000 ఇండ్లు కడితే, ఇప్పుడు మొదటి విడతగా 4,50,000 ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తుందని, రాబోయే 4 సంవత్సరాల్లో 20 లక్షల ఇండ్ల లక్ష్యంగా అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని, పేదోడి పిల్లవాడికి మంచి విద్య అందేట్లు అనేక సంస్కరణలు చేపట్టిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద రూ. 657 కోట్లు ఖర్చు పెట్టి, పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసిందని అన్నారు. పూర్తి పారదర్శకంగా 40 వేల మందికి ప్రమోషన్లు, బదిలీలు చేపట్టిందని, మెగా డిఎస్సి ద్వారా 11 వేల 56 టీచర్ ఉద్యోగాల నియామకం చేసిందని మంత్రి అన్నారు. 40 శాతం మేర మెస్ చార్జీలు పెంచిందని, కాస్మెటిక్ చార్జీలు పెంపుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ రేస్ కార్లలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం గుర్తించి, చట్ట ప్రకారం ప్రజాప్రతినిధిని ప్రశ్నించుటకు గవర్నర్ అనుమతికి 13 రోజుల క్రిందట లేఖ వ్రాసామని, ఇంకనూ బదులు రాలేదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం ప్రజ ధనాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసిందని, అవినీతి జరిగిన ప్రతిచోటా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని, దోషులు తప్పించుకోలేరని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సతీమణి ముత్తమ్మ మృతి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ, రాయల నివాళులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామానికి చెందిన దివంగత కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే పొట్ట పింజర హుస్సేనయ్య సతీమణి ముత్తమ్మ(84) ఆదివారం రాత్రి మృతి చెందారు. వీరికి నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నలుగురు కుమారులలో పెద్ద కుమారుడు శ్రీనివాస్ గతంలో మృతి చెందగా, రెండవ కుమారుడు వేలాద్రి ఖమ్మంలో ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. మూడవ కుమారుడు రామయ్య ప్రభుత్వ ఉద్యోగ పని చేస్తూ టీఎన్జీవో స్ గతంలో జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. చిన్నవాడైనటువంటి నరసింహారావు ఖమ్మం డిగ్రీ కాలేజీలో ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. ఇరువురి కుమార్తెలు వెంకట్రామ వెంకమ్మల కు వివాహాలు జరిగాయి. గత కొంతకాలంగా ముత్తమ్మ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఆదివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇంచార్జి దయాకర్ రెడ్డి, నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్టెకోల నాగార్జునరావు, మీసా ముత్తయ్య, మీసా నాగేశ్వరావు, కట్టెకోల నాగేశ్వరరావు, సుధాకర్, అనగాని నరసింహారావు, బోదులబండ సొసైటీ అధ్యక్షుడు అనంత్ కాశయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఖాజామియా, డాక్టర్ అహమ్మద్ తదితరులు ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదివారం స్వగ్రామమైన బోదులబండ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# మధిర పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ సేవలు ప్రారంభం

- మధిర పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు వినియోగించుకోండి
- సబ్ డివిజనల్ పోస్టల్ అధికారి వై కోటేష్




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి**

సోమవారం నుండి మధిర పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ సేవలు వినియోగించుకోవాలని మధిర పోస్టల్ అధికారివై.కోటేష్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మదిర పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు పని చేశాయని, కొన్ని సాంకేతిక కారణాలతో అప్పుడు సేవలు నిలిపివేయటం జరిగిందని, కానీ ఇప్పుడు పూర్తి సాంకేతిక సామర్థ్యంతో ఆధార్ సేవలను ప్రజలకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆధార్ కు సంబంధించిన అన్ని రకాల సేవలను వినియోగదారులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. దానికి సంబంధించిన పత్రాలతో వినియోగదారులు వచ్చి తగు సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఉదయం 9-00 గంటల నుంచి సాయంత్రం 4-00 గంటల వరకు ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీరామ్ తెలిపారు.


# చికిత్స పొందుతున్న ఏకలవ్య ఇంటర్ విద్యార్థిని పరామర్శించిన ఆదివాసి నాయకులు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 11:** గత రెండు రోజుల క్రితం దుమ్ముగూడెం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న మట్ట ధనలక్ష్మి అనే విద్యార్థిని పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉండగా ఆ విద్యార్థిని గిరిజన సంఘాల నాయకులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘం డివిజన్ నాయకులు సోందె మల్లుదొర కూరం బొర్రయ్య తెల్లం వీరస్వామి ఆమె వైద్యం పొందుతున్న పరిస్థితిని చూసి విద్యార్థిని అత్యాయత్నానికి కారకులైన ఏకలవ్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఉన్నత అధికారులు అట్టి పాఠశాల యజమాన్యంపై పాఠశాలపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తెలుగు టీచర్స్ హయంలో ఏకలవ్య పాఠశాల సవ్యంగా విద్యార్థులకు ఎటువంటి బందులు రాకుండా రాకుండా నడిచేదని కానీ ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుండి కేంద్రం కేటాయించిన రెగ్యులర్ టీచర్ల వలన ఈ యొక్క పాఠశాల చాలా అనేక సంఘటన లు చోటు చేసుకుంటాయని అన్నారు కేంద్రం నుంచి వచ్చిన హిందీ ఉపాధ్యా యులు ఇక్కడి పిల్లలకి హిందీ భాషలో మాట్లాడ టం హిందీలో బోధన చేయడం తో పాఠశాల విద్యార్థిని విద్యార్థు లకు పాఠాలు అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని అన్నారు ఇంత జరుగుతున్నా ఆర్ సి ఓ ఇప్పటికి స్పందించకపోవడం అధికారుల బాధ్యత రాహిత్యానికి నిదర్శనం అని ఆరోపించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వీరమాచినేని వినీల్ తెల్లం నరేష్ కారం గోపాలరావు అపక నాగయ్య వర్స ముదరాజు తదితరులు పాల్గొన్నారు

# 'సిరిగుండం'లో సర్వే చేయండి

- కలెక్టర్ ఐటిడిఏ పిఓ భద్రాచలం ఎమ్మెల్యేలను కలిసిన సిరిగుండం గ్రామస్తులు
- సిరిగుండం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టాలని విజ్ఞప్తి
- రెవెన్యూ మంత్రితో మాట్లాడి సమగ్ర కుటుంబ సర్వే జరిగేలా చూస్తానని హామీ ఇచ్చిన భద్రాచలం ఎమ్మెల్యే





**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 11:** దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోగల వలస ఆదివాసి గ్రామం సిరి గుండం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే చేపట్టాలని ఆ గ్రామ ఆదివాసులు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ని భద్రాచలం ఐటిడిఏ పిఓని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. దుమ్ముగూడెం మండలంలో అన్ని గ్రామాలలో కుటుంబ సమగ్ర చేసే అధికారులు ఇంటింటికి సర్వే చేసేందుకు తెలిపే స్లిప్పులను ప్రతి ఇంటికి అంటించగా సిరిగుండం గ్రామంలో మాత్రం అధికారులు ఇంటింటికి స్లిప్పులు అంటిం చలేదు దీంతో గ్రామపంచాయతీ కార్యదరి ్శని సమగ్ర కుటుంబ సర్వే జరిపె అధికారు లను తమ గ్రామంలో స్లిప్పులు ఎందుకు అందించలేదని గ్రామస్తులకు మీ గ్రామం సర్వే లిస్టులో లేదని అందుకే సర్వే జరప డం లేదని తెలపడంతో 30 సంవత్సరంలో పైబడి సిరిగుండంలో నివాసం ఏర్పరచు కొని సాగు చేస్తూ కూలి నాలు చేస్తూ నివసిస్తున్న మాకు తెలంగాణ రాష్ట్రంలో కనీసం మమ్ములను మనుషులుగా గుర్తించే పరిస్థితి లేకుండా పోతుందని గ్రామస్తులు అధికారుల ముందు ఎమ్మెల్యే తమ ఆవేదన వెల్లబుచ్చుకున్నారు. దీనికి స్పందించిన అధికారులు సమస్యను పరిశీలించి పరిష్క రిస్తామని తెలుపగా భద్రాచలం ఎమ్మెల్యే నీ కలిసి సిరిగుండం గ్రామస్తులు సమస్యను ఆయనకు విన్నవించగా స్పందించిన ఆయన ఫోన్ ద్వారా దుమ్ముగూడెం తాసిల్దార్ తో మాట్లాడగా ఆ గ్రామం మన లొకేషన్ లో లేదని ఆయన తెలపడంతో గత 30 సంవత్సరాల కాలం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి వారికి తెలంగాణ రాష్ట్రం నుండే ప్రభుత్వం నుండి వైద్యం ఉపాధి హామీ తదితర కార్యక్రమాలు అందుతున్నాయని మరో మారు ఆ గ్రామాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తాసిల్దార్ కి తెలిపారు. సిరిగుండం గ్రామస్తులతో మాట్లాడుతూ ఈ సమస్యపై రెవెన్యూ మంత్రి గారితో మాట్లాడి సిరిగుండం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే జరిగేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులు ఆందోళన చెందవలసిన అవస రం లేదని హామీ ఇచ్చారు ఈ కార్యక్ర మంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సరియ కోటేశ్వరరావు నాయకులు సోయం నరసింహారావు ఉబ్బా సీతారామయ్య సిరిగుండం గ్రామస్తులు సవలం పుల్లయ్య మడకం రమేష్ మడకం నందా కోవాసి ఉంగమ్మ బాడిచే రామ లక్ష్మి మడివి దేవమ్మ మడకం దేవరాజ్ మడివి సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల విద్యార్థినిని మందలించిన ప్రిన్సిపల్, వార్డెన్ లనుపై చర్యలు తీసుకోవాలి



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 11:** పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థిని మట్ట ధనలక్ష్మి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మాజీ సర్పంచ్ కంతి సమ్మయ్య దొర, ఆదివాసీ నాయకులు కోడి చంటి బాబు దొర సోమవారం పరామర్శించారు. మాట్లాడుతూ లక్ష్మీనగరం ఏకలవ్య గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నం చేయడం బాధాకరమని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రిన్సిపల్, వార్డెన్ లే కారణమని ఆరోపించారు. ఏకలవ్య గురుకుల పాఠశాలలో గత నాలుగు నెలల నుండి అనేక సమస్యలు తలెత్తుతున్న ఆర్ సి ఓ పట్టించుకోకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాడని అన్నారు. అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం కారణంగానే పాఠశాలలో తరచూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఇప్పుడు నా ఊహ తెలిసిన సిబ్బందిపై ముందుగా చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటి సంఘటనలు మళ్లీమళ్లీ పునరావృతం అయ్యే తలెత్తేది కాదని. ఇప్పటికైనా ఈ అవాంఛనీయ సంఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకొని చికిత్స పొందుతున్న విద్యార్థినికి మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు.

## అగ్ని ప్రమాదపు బాధితులకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 11:** దుమ్ముగూ డెం మండల లచ్చగూడెం గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన మిడియం రాజేష్, మిడియం సవిత కుటుం బాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఇంటిసా మాగ్రి నిత్యవసర సరుకులు నగదు'ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఇందిర మ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి సూర్యనారా యణ, నాగేశ్వరరావు దుమ్ముగూడెం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమం

- మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలింపు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 11:** దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఇంటర్ విద్యార్థిని మట్ట ధనలక్ష్మి తాను చేయని తప్పుకు పాఠశాల యాజమాన్యం మందలిం చారన్న కారణంతో గత మూడు రోజుల క్రితం తన స్వగ్రామం పెద్ద నల్లబల్లిలో పురుగులు మందు తాగి ఆత్మహత్యాయ త్నానికి ప్రయత్నించి భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు తెలిసిందే. కాగా సదరు విద్యార్థిని పంట పొలాలో కలుపు గడ్డిని నివారిం చేందుకు ఉపయోగించే నామనీ గోల్డ్ గడ్డి మందుని సేవించడంతో అత్యంత ప్రమాదకరమైన ఆ మందు వళ్ళ గత రెండు రోజుల నుండి ఆమెకు చికిత్స అందిస్తున్న ఆమె ఆరోగ్యం మెరుగుపడే సూచనలు కనిపించకపోగా ఆరోగ్యం మరింత క్షీణిస్తుండడంతో డాక్టర్ సలహా మేరకు మెరుగైన వైద్యం అందించేం దుకు సోమవారం హుటా హుటిన అత్యవసర వాహనంపై హైదరాబాదు తరలించారు